మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

1.3.2026 ఆదివారం Sunday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 311 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



యాంసాని శివ కుమార్
ఎడిటర్ - జనతా న్యూస్

విద్యా కమిషన్ నివేదిక

# సంస్కరణల సాహసమా? సామాజిక బాధ్యత నుండి విరమణనా?



ప్రభుత్వ విద్య బలోపేతానికి మార్గదర్శకమా? లేక పేద విద్యార్థులపై అదనపు భారమా? రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న మేధోమథనం.

రాష్ట్ర విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక తెలంగాణ విద్యా రంగ భవిష్యత్తును నిర్ణయించే ఒక కీలకమైన పత్రం. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ఇందులో అనేక సూచనలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతిపాదనలు మాత్రం భిన్నమైన చర్చలకు దారితీస్తున్నాయి. ఈ నివేదిక కేవలం పరిపాలనా మార్పులుగా మిగిలిపోకుండా, ప్రతి విద్యార్థికి నాణ్యమైన చదువును అందించేలా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష.

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం రేవంత్

**జనతా న్యూస్, హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం

మిగతా 2 లో



## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సీఎం రేవంత్



# స్వార్థంతోనే ఫ్యూచర్ సిటీ డ్రామా

## అట్టడుగు స్థితిలో హైదరాబాద్.. ఇది రేవంత్ పాపమే

- తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సిటీని బలిపెడుతున్నారు
- జీహెచ్ఎంసీ పరిధిలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జిలతో కేటీఆర్ సమీక్ష

వివరాలు 3 లో

గత పదేళ్లకాలంలో ఎంతో కష్టపడి నిర్మించుకున్న హైదరాబాద్ నగరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే కుప్పకూల్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్రెడ్డి అవినీతి, అక్రమాలు, స్కాంలు, వల్లనే నగరానికి ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు.

3

## విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా

- దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు
- కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

## పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ధి
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





## విద్యా కమిషన్ రిపోర్ట్ చెత్తబుట్టలో వేయాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఉపాధ్యాయుల జీతాల కోత, ఉత్తీర్ణత మార్కుల పెంపుపై తీవ్ర అభ్యంతరం

# మరోమారు యుద్ధమేఘాలు

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు

## ప్రతిదాడులకు దిగిన ఇరాన్

మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



4

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

## నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన పక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# వికారాబాద్‌లో విషాద ఘటన

## ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

**వికారాబాద్,ఫిబ్రవరి28 :** వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డుగా పనిచేసి ఆరేళ్ల క్రితం మరణించాడు. అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బలిజ దివ్య మృతదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రియమైన అమ్మ, నా కుటుంబసభ్యులు నేను ఇటువంటి నిర్ణయం తీసుకున్నందుకు నన్ను క్షమించండి. నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నా. అమ్మా.. నీకు నేను భారం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నా. నాన్న ఉంటే బాగుండే అమ్మ. నాన్న లేనందుకే నీకు ఇన్ని కష్టాలు. నన్ను క్షమించు అమ్మా' అని అందులో రాసి ఉంది. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బలిజ దివ్య ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిజామాబాద్‌లో కర్కశ కొడుకు దుర్మార్గపు చర్య

## తల్లిపై దారుణంగా దాడి... బతికుండగానే మంటల్లోకి నెట్టి

**నిజాబాద్,ఫిబ్రవరి28 :** నిజామాబాద్ జిల్లాలోని కోటగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వృద్ధురాలైన తన కన్నతల్లిని మద్యానికి బానిసైన ఓ కొడుకు సజీవ దహనం చేశాడు. కోటగిరికి చెందిన భూమవ్వ కొడుకు మద్యానికి బానిసై రోజూ డబ్బుల కోసం తల్లిని వేధించేవాడు. ఈ క్రమంలో శనివారం కూడా డబ్బుల కోసం భూమవ్వతో గొడవపడ్డాడు. ఆమె తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో దాడి చేసి చంపాడు. తల్లిపై ఇంట్లోని పాత దుస్తులు వేసి నిప్పంటించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పామాయిల్ రైతులకు శుభవార్త

## టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర

## 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది

## పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..
పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే..జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# శారద పీఠం భూములు కొనసాగింపు

## జలమండలికి కేటాయింపులు రద్దు

## అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

## వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం

## 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత

## సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు

## ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనా కుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్-పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలో చేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

## కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

## ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

## తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర



**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్గి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించు కున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతు న్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది.

బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటు లోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి.మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కార్యక్రమంలోహెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# విద్యా కమిషన్ రిపోర్ట్ చెత్తబుట్టలో వేయాలి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ఉపాధ్యాయుల జీతాల కోత, ఉత్తీర్ణత మార్కుల పెంపుపై తీవ్ర అభ్యంతరం**

హైదరాబాద్, జనత న్యూస్: విద్యా రంగ అభివృద్ధికి అవసరమైన సిఫారసులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలు తగ్గించాలని సూచించిన విద్యా కమిషన్ నివేదికను చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఉపాధ్యాయులను అవమానించేలా రూపొందించిన ఈ నివేదికకు నైతిక విలువ లేదన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యా కమిషన్ ఏకపక్షంగా, సంబంధిత వర్గాలను సంప్రదించకుండా నివేదిక రూపొందించిందని ఆరోపించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, స్కావెంజర్లు లేకపోవడం, ఉపాధ్యాయుల ఖాళీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, డీఏలు చెల్లించకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జీతాల కోత సిఫారసు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచాలన్న సిఫారసును అమలు చేస్తే పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఉన్నత విద్యకు వారు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విద్యా కమిషన్‌లో విద్యా రంగ నిపుణులు లేరని, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు. ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇవ్వకపోతే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇండ్ల కూల్చివేతల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని, పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేతలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల కేసు

**మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ అరెస్ట్**

**మెదక్,ఫిబ్రవరి28 :** మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికల మసయంలో కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మెల్యేపై దాడి చేసి, హత్యకు యత్నించారని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే 13 మంది బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి సంగారెడ్డి జైలులో ఉంచగా.. తాజాగా మల్లికార్జున గౌడ్‌ను అరెస్టు చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మెదక్ పట్టణంలోని మల్లికార్జున గౌడ్ నివాసానికి శనివారం తెల్లవారుజామున భారీగా పోలీసులు మోహరించారు. ఇంట్లోకి వెళ్లి ఆయన్ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున మల్లికార్జున గౌడ్ నివాసానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో మల్లికార్జున రెడ్డిని అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

**పోలీస్ కేసులతో కుట్రపూరిత చర్యలు: హరీష్ రావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# యాదగిరీశుడి సేవలో త్రిపుర గవర్నర్

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి28 :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనా రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబసమేతంగా యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన.. వీవీఐపీ అతిథి గృహం నుంచి ప్రధానాలయంలోకి వెళ్లారు. ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోకి తీసుకెళ్లి స్వయంభు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి ప్రధానార్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా.. ఏవో భవానీ స్వామి వారిప్రసాదాన్ని అందజేశారు.

# స్వార్థంతోనే ఫ్యూచర్ సిటీ డ్రామా

**అట్టడుగు స్థితిలో హైదరాబాద్..**
**ఇది రేవంత్ పాపమే**
**తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సిటీని బలిపెడుతున్నారు**
**జీహెచ్ఎంసీ పరిధిలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జిలతో కేటీఆర్ సమీక్ష**



**హైదరాబాద్ :** గత పదేళ్లకాలంలో ఎంతో కష్టపడి నిర్మించుకున్న హైదరాబాద్ నగరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే కుప్పకూల్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్రెడ్డి అవినీతి, అక్రమాలు, స్కాంలు, వల్లనే నగరానికి ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపిం చారు. పారిశుధ్యం నుంచి ప్రజా రవాణా దాకా అన్ని రంగాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతు న్నాయని అన్నారు. శనివారం హైదరాబాద్లోని జీహెచ్ ఎంసీ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, నియో జకవర్గ ఇన్చార్జ్‌తో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరా భివృద్ధి, ప్రభుత్వ వైఫల్యాలు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలపై నేతలకు దిశాని ర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ.. రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాల కోసం, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే నగరాన్ని పతనం చేస్తున్నారని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికొదిలేసి, తన భూము లకు విలువ పెంచుకోవడం కోసం ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. రేవంత్ రెడ్డి 24 నెలల పాలనలో చేసింది కేవలం భూముల కుంభకోణాలే. హైడ్రా పేరుతో సామాన్యులను భయపెట్టి, టీడీఆర్, పారిశ్రామిక భూముల స్కామ్ల ద్వారా వేల కోట్ల రూపాయలు దోచుకుం టున్నార ని కేటీఆర్ మండిపడ్డారు.

**కాంగ్రెస్కు ఓట్లు వేయలేదని కక్ష...**

హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ ఆర్థిక ఇంజిన్గా తాము తీర్చిదిద్దితే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దానిని



పూర్తిగా పండబెట్టిందని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నగర ప్రజలు కాంగ్రెసు ఓట్లు వేయలేదన్న ఏకైక ఏకైక కక్షతోనే, ఇక్కడి మౌలిక వసతులను రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు. పారిశ్రామిక ప్రగతి కుంటుపడిందని, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని ఆయన పేర్కొన్నారు. నగరంలో పౌర సేవలు అస్తవ్యస్తంగా తయారయ్యాయనికేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్ల క్రితం ఉన్న కరెంట్ కోతలు, తాగునీటి ఎద్దడి మళ్లీ దర్శనమిస్తున్నాయి. పారిశుధ్యం పడకేసింది, 8 "నీసం దోమల నివారణ కూడా చేయలేనంత దుర్మార్గమైన స్థితిలో నేడునగరం ఉంది. ప్రజారవాణా వ్యవస్థ ఛిన్నాభిన్న మైంది. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని గట్టిగా ఎండగడతాం అని స్పష్టం చేశారు.

**మూడు కార్పొరేషన్లకు పార్టీ నేతలు నియామకం**

హైదరాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని, ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, పక్షపాత వైఖరిని ప్రజల ముందు ఉంచుతామని కేటీఆర్ అన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేటీఆర్ – పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సమన్వయ బాధ్యతలను పార్టీ నేతలకు అప్పగించారు. జీహెచ్ఎంసీ పరిధిని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్. మాజీ ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్కు, మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి అప్పగించారు. ఈ సమావేశంలో మల్లారెడ్డి, సబితారెడ్డి, సుధీర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్, దాసోజు, కర్నె ప్రభాకర్, శంబీపూర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, వాణిదేవి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేటీఆర్**

నగరంలోని నాంపల్లిలో రెడ్డోజు పంక్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్సీసలీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కేటీఆర్ పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ నాయకులు దేవీ ప్రసాద్ ఉన్నారు.

# విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

**చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా**
**దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు**
**కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం**



**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామిజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామిజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం

**పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాయాలు**

**సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన**

**పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ.. 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి.. రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు**



**కాకినాడ,ఫిబ్రవరి28 :** కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గౌడతా మహేశ్, గౌడతా రాము, గౌడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

# యుద్ధం వేళ పలు విమానాలకు ఆటంకం

**శంషాబాద్ నుంచి పలు రూట్లలో విమానాలు రద్దు**

**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఇప్పటికే 10 విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు నిరాశగా వెనుదిరిగారు. దేశంలో ఉన్న పలు ఎయిర్ పోర్ట్‌ల నుంచి ఇరాన్ ఇజ్రాయిల్ వెళ్ళే విమానాలు రద్దు కావడం గమనార్హం. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయిల్‌లో అన్ని ఎయిర్ పోర్ట్‌లు మూసివేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు చేస్తుండగా.. ఖతార్, బెహ్రాయిన్, కువైట్, యూఏఈలో ఉన్న అమెరికా ఫోర్సెస్‌పై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఖతార్, కువైట్, యూఏఈ దేశాలు ఎయిర్ స్పేస్ ను క్లోజ్ చేశాయి. ఖతార్ రాజధాని నగరం దోహాలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఖతార్ డిఫెన్స్ మినిస్ట్రీ ఈ మిస్సైల్ అటాక్?ను ధృవీకరించింది. దోహా నగరాన్ని ఇరాన్ మిస్సైల్స్ టా÷-గ్గ్÷ట్ చేసినట్లు తెలిసింది. ఇజ్రాయెల్ కూడాఎయిర్ స్పేస్‌ను క్లోజ్ చేసింది. టెల్ అవీవ్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. మార్చి 7 వరకు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, లెబనాన్‌లోని బీరుట్, ఒమన్‌లకు విమానాలను నిలిపివేస్తున్నట్లు జర్మనీకి చెందిన విమానయాన సంస్థ లుఫ్తాన్సా తెలిపింది. శనివారం, ఆదివారం దుబాయ్‌కు బయలుదేరే విమానాలను కూడా ఈ ఎయిర్ లైన్ కంపెనీ నిలిపివేసింది. హంగేరీకి చెందిన తక్కువ ధర క్యారియర్ విజ్ ఎయిర్ సంస్థ.. మార్చి 7 వరకు ఇజ్రాయెల్, దుబాయ్, అబుదాబి, ఒమన్?లకు బయలుదేరే అన్ని విమానాలను తక్షణమే నిలిపివేసింది. ఇరాన్‌లో దాడుల తర్వాత డచ్ క్యారియర్ ఐఒఓ ఆమ్స్టర్డామ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్లే విమానాన్ని రద్దు చేసింది. ఢిల్లీ నుంచి -టెల్ అవీవ్ వెళ్లాల్సిన విమానాన్ని ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. ఇజ్రాయెల్ గగనతలం మూసివేయడంతో ఎయిర్ ఇండియా ఢిల్లీ-టెల్ అవీవ్ విమానాన్ని (ఒఎ139) ముంబైకి మళ్లించడం గమనార్హం.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

**గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు**

**హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ**

**హైదరాబాద్,ఫిబ్రవరి28 :** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# మరోమారు యుద్ధమేఘాలు

**ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు**

**ప్రతిదాడులకు దిగిన ఇరాన్**



టెలిఅవీవ్,ఫిబ్రవరి28 : మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్‌అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్‌అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్‌అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇజ్రాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది.

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

**40మంది మృతి చెందినట్లు సమాచారం**

**చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రాయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

## ఇరాన్‌పై విరుచుకు పడుతున్న బాంబులు

**దాడిలో టాప్ కంమాండర్‌ను లేపామన్న ఇజ్రాయిల్**

మిడిల్ ఈస్ట్ లో యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో యుద్ధం ప్రారంభించిన ఇజ్రాయెల్, అమెరికా దళాలు.. ఇరాన్ ఆర్మీ బేస్ క్యాంపులు, కీలక నేతల ఇండ్లే లక్ష్యంగా దాడులకు దిగాయి. హోరాహోరీగా సాగుతున్న యుద్ధంలో ఇరాన్ టాప్ కమాండర్ ను లేపేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. శనివారం ఇజ్రాయెల్ దాడిలో.. ఇస్లామిక్ రివొల్యూషనరీ గార్డ్ కాప్స్ కమాండర్ మొహమ్మద్ పక్‌పోర్ చనిపోయినట్లు ఇజ్రాయెల్ అధికారిక మీడియా ప్రకటించింది. ఇరాన్ అత్యంత శక్తివంతుల్లో ఒకరైన పక్పోర్.. కమాండర్ గా నియమితులై 260 రోజులైనట్లు పేర్కొంది. అయితే ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ 2025లో అప్పటి కమాండర్ హుస్సేన్ సలామిని తొలగించిన తర్వాత, పాక్‌పూర్‌ను మేజర్ జనరల్ హోదాకు ప్రమోట్ చేశాడు. తమపై దాడికి ప్రయత్నిస్తే వెంటనే ప్రతిస్పందిస్తామని గత నెలలోనే, పక్‌పూర్ ఇజ్రాయెల్ , అమెరికాలను హెచ్చరించాడు. మేం సిద్దంగా ఉన్నాం.. ట్రిగ్గర్‌పై వేలు పెట్టి రెడీ ఉంచాం.. జస్ట్ నొక్కడమే.. అని హెచ్చరికలు జారీ చేశాడు. ఇస్లామిక్ రిపబ్లిక్ రాజకీయ వ్యవస్థను రక్షించే పనిలో, దేశ భద్రత విషయంలో విస్తృతమైన అధికారాలను కలిగి ఉంటుంది.

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

**మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది.. ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**

**వాషింగ్టన్,ఫిబ్రవరి28 :** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళ్లల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.

# శ్రీవారి ముడుపు పత్రం పథకం' ప్రారంభం

**విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం**

**రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల**

**టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు**

**రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు మండలి ఆమోదం**

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

**తిరుమల,ఫిబ్రవరి28 :** టీటీడీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయింపు చేశారు.. ఇందులో భాగంగా డిజిటల్ క్లాస్ రూములు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌళిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు ఆమోదం ఇచ్చింది. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం 'శ్రీవారి ముడుపు పత్రం పథకం' ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారు. ఇందుకు బదులుగా భక్తులు తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చు. తద్వారా భక్తులు నగదు, నాణెలు తీసుకువచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ రూ.100 కోట్ల నుండి రూ.120 కోట్లు విరాళం అందించేందుకు ముందుకు రావడంతో పనులు ప్రారంభించేందుకు ఆమోదం ఇచ్చారు. ఆలయాలు, ప్రాకారాలు, రాజ గోపురాలు తదితర నిర్మాణాలకు అయ్యే ఖర్చును దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా శ్రీవాణి ట్రస్టు మార్గదర్శకాలను మార్పు చేసేందుకు ఆమోదం ఇచ్చారు. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం ఏర్పాటుకు గాను డ్రై ఐల్యాండ్ నిర్మించేందుకు నిర్ణయం. అందుకుగాను రూ.20.17 కోట్లతో పనులకు ఆమోదం. కోయంబత్తూర్, గువహటి, బెలగావి, అదేవిధంగా పాట్నా వద్ద మోకామ నగరంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు టీటీడీకి కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆమోదం. వకుళమాత ఆలయంలో అక్షర గోవిందం పేరుతో అక్షరాభ్యాస కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయం. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసే దాదాపు 70 వేల మంది భక్తులకు ఈ ఏడాది అదనంగా రూ.50 విలువ చేసే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించాలని నిర్ణయించాం. గత ఏడాది తలంబ్రాల ప్యాకెట్ కిట్‌ను అందించిన విషయం తెలిసిందే. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా రూ. 4.25 కోట్లతో విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్ మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా తిరుపతిలో 356 మంది, తిరుమలలో 371 మంది భద్రత సిబ్బంది నియామకానికి ఆమోదం. అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో ఎక్స్ రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటుకు ఆమోదం. తిరుమల, తిరుపతిలోని టీటీడీ గోశాలలు, పలమనేరు లోని శ్రీవేంకటేశ్వర ఇంక్యూబేషన్ సెంటర్ లలో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం.



టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పని చేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించేందుకు గాను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం. పార్వతీపురం మన్యం జిల్లాలో శ్రీ వేంకటేశ్వర దివ్య క్షేత్రం నిర్మాణానికి రూ.14.25 కోట్లు కేటాయింపు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఆమోదం. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, సత్రాలు, విశ్రాంతి భవనాలు, యాత్రికుల వసతి సముదాయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో రూ.10.75 కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం. ఇటీవల చాలామంది తమ స్వప్రయోజనాల కోసం తిరుమలలో అసత్య కథనాలతో రీల్స్ చేసి సోషియల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఎంతో భక్తితో తిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతినేలా పోస్టు పెట్టేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ నివేదిక

# సంస్కరణల సాహసమా? సామాజిక బాధ్యత నుండి విరమణనా?






ప్రభుత్వ విద్య బలోపేతానికి మార్గదర్శకమా?

లేక పేద విద్యార్థులపై అదనపు భారమా?

రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న మేధోమథనం

రాష్ట్ర విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక తెలంగాణ విద్యా రంగ భవిష్యత్తును నిర్ణయించే ఒక కీలకమైన పత్రం. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ఇందులో అనేక సూచనలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతిపాదనలు మాత్రం భిన్నమైన చర్చలకు దారితీస్తున్నాయి. ఈ నివేదిక కేవలం పరిపాలనా మార్పులుగా మిగిలిపోకుండా, ప్రతి విద్యార్థికి నాణ్యమైన చదువును అందించేలా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష.



యాంసాని శివ కుమార్
ఎడిటర్ - జనతా న్యూస్

### 1. విద్యార్థుల నమోదు: పునరాలోచన అవసరం

గ్రామీణ ప్రాంతాల్లో(ఇంటర్ నెట్ లో ఉన్న సమాచారం మేరకు): ASER 2024 నివేదిక ప్రకారం, 6-14 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లల్లో ప్రభుత్వ పాఠశాలల నమోదు 2022లో 70.1% ఉండగా, 2024 నాటికి అది 59.8% కి తగ్గడం అనేది విద్యా వ్యవస్థలో మనం గమనించాల్సిన ఒక సామాజిక హెచ్చరిక. మెరుగైన సౌకర్యాల కోసం చాలా కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నాయి.

హేతుబద్ధీకరణ సవాలు: తక్కువ నమోదు ఉన్న బడులను విలీనం (Rationalization) చేసేటప్పుడు, ఆ నిర్ణయం విద్యార్థులకు పాఠశాలను దూరం చేయకూడదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రత్యామ్నాయ రవాణా లేదా ఇతర వసతులపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ అవసరం.



### 2. విద్యా ప్రమాణాలు: ప్రోత్సాహకరంగా ఉండాలి

ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచాలన్న ప్రతిపాదన విద్యా నాణ్యతను పెంచాలనే మంచి సంకల్పంతో కూడుకున్నదే. అంతర్జాతీయ పోటీకి విద్యార్థులను సిద్ధం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

సదుపాయాల కొరత: అయితే, ఈ ప్రమాణాలను అందుకోవాలంటే విద్యార్థులకు అవసరమైన అదనపు బోధన, డిజిటల్ తరగతులు మరియు ఉపాధ్యాయుల పూర్తిస్థాయి మద్దతు ముందుగా అందాలి. అప్పుడే ఈ మార్పు విద్యార్థులపై ఒత్తిడిని పెంచకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.

### 3. ఉపాధ్యాయుడు: పెట్టుబడా? భారమా?

ఉపాధ్యాయుల వేతనాలు మరియు నిర్వహణ వ్యయాన్ని కేవలం ఆర్థిక కోణంలో కాకుండా, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన 'పెట్టుబడి'గా చూడాలి.

"తరగతి గదులే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఆ గదుల్లో మార్పును తలపెట్టే ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు, గౌరవం మరియు ప్రోత్సాహం అందించడం వల్ల విద్యా వ్యవస్థ మరింత చైతన్యవంతం అవుతుంది." ఉపాధ్యాయుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుంటూ, వారిని ఈ మార్పుల్లో భాగస్వామ్యం చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు.

### 4. రాజకీయ పక్షాల ఆరోపణలు - ఆందోళనలు

ఈ నివేదికపై రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలు తమదైన శైలిలో స్పందిస్తున్నాయి:

ప్రతిపక్షాల విమర్శలు: గత పదేళ్లలో నిర్మించిన విద్యా వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం నీరుగారుస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా ఉపాధ్యాయుల వేతనాలను 'భారం'గా పేర్కొనడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడుతోంది.

బీజేపీ స్పందన: ఉపాధ్యాయుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు.

ప్రభుత్వ వివరణ: ఇది కేవలం ఒక చర్చా పత్రం మాత్రమేనని, ఎవరికీ అన్యాయం జరగకుండా అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

### 5. గురుకులాలు: ఉన్నత శిఖరాల దిశగా..


తెలంగాణ గురుకుల వ్యవస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. కొత్త భవనాల నిర్మాణం కంటే, ఉన్న గురుకులాల్లో వసతులను మెరుగుపరచడం, భద్రతను పెంచడం మరియు విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి కమిషన్ సూచనలు హేతుబద్ధంగా ఉన్నాయి.

### ముగింపు: కావాల్సింది 'సమగ్ర సంభాషణ'

విద్యా కమిషన్ నివేదికను ఒక "మార్గదర్శక పత్రం" (Guiding Document) గా భావించాలి తప్ప, అదే అంతిమ నిర్ణయం కాకూడదు. ప్రభుత్వం దీనిని కేవలం రాజకీయ కోణంలో కాకుండా, సామాజిక బాధ్యతగా విశ్లేషించాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యావేత్తలతో స్నేహపూర్వక చర్చలు జరపాలి.

రాజకీయ పక్షాల విమర్శల్లోని సహేతుకతను పరిగణనలోకి తీసుకుని, అందరికీ ఆమోదయోగ్యమైన మార్పులు తీసుకురావాలి.

**విద్య అనేది కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాదు, అది ఒక సామాజిక పెట్టుబడి. మన తరగతి గదులు ఎంత బలంగా ఉంటే, మన రాష్ట్ర భవిష్యత్తు అంత ఉజ్వలంగా ఉంటుంది. సంస్కరణలు విద్యార్థుల మేధస్సును పెంచేలా ఉండాలి కానీ, వారి అవకాశాలను కుదించేలా ఉండకూడదు.**



---

## ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

**సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు**

**4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ పై విజయం**

**కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం**

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్?ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్? సెమీస్? రేస్?లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్?లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్?కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్?రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్?లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్?లో అదరగొట్టిన విల్ జాక్స్?కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్?కప్? ఎడిషన్?లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్?గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్?రౌండర్ షేన్ వాట్సన్ టాప్?లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్?లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్?లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్?గా 40 ఓవర్ల మ్యాచ్? (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్?కప్?లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్?గా భారత్-పాక్ మ్యాచ్?తో సమంగా నిలిచింది. ఇదే సీజన్?లో శ్రీలంక వేదికగా ఇటీవల జరిగిన భారత్- పాక్? మ్యాచ్?లోనూ స్పిన్నర్లు 31 ఓవర్లు బౌలింగ్ చేశారు. అలాగే ఈ టోర్నీలోనే శ్రీలంక- న్యూజిలాండ్ మ్యాచ్?లోనూ 30 ఓవర్లు స్పిన్నర్లు బౌలింగ్ చేశారు. అంటే ఈ ఎడిషన్?లోనే మూడు మ్యాచ్?ల్లో 30పై చిలుకు ఓవర్లను స్పిన్నర్లు బౌలింగ్ చేశారు. లక్ష్య ఛేదనలో చివరి 18 బంతుల్లో ఇంగ్లండ్ విజయానికి 43 పరుగులు అవసరమయ్యాయి. పిచ్ స్లోగా ఉండటంతో న్యూజిలాండ్ విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ గ్లెన్ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్లో రెహాన్ అహ్మద్ సిక్సర్ బాదగా.. విల్ జాక్స్ 6, 4, 4తో 22 పరుగులు పిండుకొని మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. క్రీజులో ఇద్దరు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉండగా ఆఫ్ స్పిన్నర్ అయిన విల్ జాక్స్‌తో బౌలింగ్ చేయించి న్యూజిలాండ్ మూల్యం చెల్లించుకుంది. ఒకే ఓవర్లో 22 పరుగులు రావడంతో ఇంగ్లండ్ ఈజీగా మిగిలిన పరుగులను చేసి విజయాన్నందుకుంది. ఇంగ్లండ్ విజయంతో పాకిస్థాన్ సెమీస్ ఆశలు సజీవంగా ఉన్నాయి. శ్రీలంకతో శనివారం జరిగే తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో మెరుగైన రన్‌రేట్‌తో విజయం సాధిస్తే పాకిస్థాన్‌కు సెమీస్ బెర్త్ దక్కుతుంది. న్యూజిలాండ్ రన్‌రేట్ మెరుగ్గా ఉన్న నేపథ్యంలో ఆ జట్టుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

## డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

**వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం**

**నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్**

**గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు**




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి. గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది. అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం. ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది. దాంతో సంజూ, అభిషేక్ శర్మనే ఓపెనర్లుగా కొనసాగనున్నారు. ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనుండగా.. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. జింబాబ్వే మ్యాచ్ తరహాలో టాప్-6 బ్యాటర్లు చెలరేగితే.. టీమిండియాకు తిరుగుండదు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ లోయరార్డర్‌లో ఆడనున్నారు. బౌలింగ్‌లో విఫలమవుతున్న శివమ్ దూబేను తప్పించాలనుకుంటే రింకూ సింగ్ తుది జట్టులోకి వస్తాడు. కానీ ఈ సాహసం టీమిండియా చేయకపోవచ్చు. ఇక బౌలింగ్‌లో బుమ్రా సూపర్ ఫామ్ భారత్‌కు కలిసొచ్చే అంశం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌తో కూడిన భారత బౌలింగ్ దాడిని ఎదుర్కోవడం వెస్టిండీస్‌కు పెద్ద సవాలే. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నారు.

### జింబాబ్వేతో భారత తుది జట్టు(అంచనా)

భారత్: అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

# జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ 'వందన్' వార్షికోత్సవం

కరీంనగర్, జనత న్యూస్: స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ మైదానంలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ వార్షికోత్సవాన్ని "వందన్" పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూహెచ్ కొండగట్టు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాస్, చొప్పదండి పరిపాలక సంఘం చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వేడుకలకు అధ్యక్షత వహించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ముఖ్య అతిథులు విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందగలరని పేర్కొన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను విశ్లేషణాత్మకంగా సాధన చేస్తే విజయం సులభమవుతుందని సూచించారు. పోటీ ప్రపంచంలో ముందంజలో నిలవాలంటే కృషి, క్రమశిక్షణ అవసరమని తెలిపారు. భారతదేశం సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి సాధిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తూ తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు సాధించాయని ప్రశంసించారు. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ




సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సంస్థ విజయాల్లో భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్షిక ప్రణాళికలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. "రాను ముంబాయికి రాను", "మన తెలంగాణ రాష్ట్రం -- మన బోనాలు", "సువ్వి సువ్వి సువ్వాలమ్మ", "అవురా అమ్మకచెల్ల", "చక్ దే ఇండియా" తదితర నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంటరానితనం లేని సమాజ స్థాపన అందరి బాధ్యత



చిగురుమామిడి,జనత న్యూస్: కుల వివక్ష లేని సమాజం, అంటరానితనం లేని గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నిల కవితా వెంకటేష్ పిలుపునిచ్చారు.మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలోని అంబేద్కర్ భవన ఆవరణలో దళిత నాయకుడు మంద శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం పౌర హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ ఏకతాటిపైకి రావాలని కోరారు.సమాజంలో వివక్ష లేని జీవనశైలిని అలవర్చుకోవాలని, అందరూ కలిసిమెలిసి ఉండాలని హితవు పలికారు. పౌర హక్కులకు ఎక్కడైనా భంగం వాటిల్లితే, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఆర్ఐ నాగరాజు,పంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్, మంద శ్రీనివాస్, మానస సురేష్, శ్రీనివాస్, వార్డెన్ మహేందర్ రెడ్డి, జీపీవో బాలయ్య, శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు ముత్తయ్య, నాగయ్య, వివిధ సంఘాల నాయకులు నారల రాజయ్య, రాజశేఖర్ రెడ్డి, సంపత్ రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఎల్ఓ విధుల నుంచి విముక్తి కల్పించండి

## అంగన్‌వాడీ టీచర్ల విన్నపం



చిగురుమామిడి,జనత న్యూస్: అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ ప్రధాన విధులతో పాటు, అదనంగా అప్పగిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) బాధ్యతల నుంచి తమను తప్పించాలని కోరుతూ చిగురుమామిడి మండల అంగన్‌వాడీ టీచర్లు శనివారం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు తమ సమస్యలను విన్నవించుకున్నారు.గత 25 ఏళ్లుగా అంగన్‌వాడీ టీచర్లుగా ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నామని, అయితే గత కొంతకాలంగా అదనంగా అప్పగిస్తున్న బీఎల్ఓ బాధ్యతలు, ఆన్‌లైన్ పని ఒత్తిడి తమకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ వయసు దృష్ట్యా ఈ అదనపు పని భారాన్ని మోయడం శారీరకంగా, మానసికంగా కష్టమవుతోందని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంరక్షణ, ఇతర కీలక పనులపై దృష్టి పెట్టాల్సి ఉండగా, ఈ అదనపు బాధ్యతల వల్ల తమ ప్రధాన విధులకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. కావున, తమ సమస్యను సానుభూతితో పరిశీలించి,బీఎల్ఓ విధుల నుంచి విముక్తి కల్పించాలని వారు సంబంధిత కలెక్టర్‌ను కోరారు.

# ఉపాధ్యాయులను కించపరిస్తే సహించేది లేదు

## విద్యా కమిషన్ నివేదికపై నిరసన..

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

హుస్నాబాద్,జనత న్యూస్: ఉపాధ్యాయ వృత్తిని, ఉపాధ్యాయులను కించపరిచేలా విద్యా కమిషన్ రూపొందించిన నివేదికపై ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.సమాజంలో ఉపాధ్యాయుల పట్ల చులకన భావం కలిగించేలా ఉన్న ఈ నివేదికను వ్యతిరేకిస్తూ మహ్మదాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.తమ నిరసనను తెలియజేస్తూ ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సమాజాన్ని విద్యావంతులను చేసే ఉపాధ్యాయులను కించపరిచేలా నివేదిక రూపొందించడం దురదృష్టకరమని మండిపడ్డారు.ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఆ నివేదికను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నివేదిక తయారీలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కొలుగూరి తిరుపతిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు లింగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మహేందర్, తిరుపతి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, రమాదేవి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు భరోసా

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన హుస్నాబాద్ ఉద్యమకారులు



హుస్నాబాద్,జనత న్యూస్: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ గుర్తించి ఆదుకుంటామని, ఇందుకోసం ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనను హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు స్వాగతించారు. ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నియోజకవర్గ కన్వీనర్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో వారు మాట్లాడుతూ, మంత్రి నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాలను విస్మరించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సబ్ కమిటీ ఎలాంటి కాలయాపన చేయకుండా, కేవలం రెండు నెలల్లోనే నివేదికను రూపొందించాలని వారు కోరారు.జిల్లా కేంద్రాల్లో 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించడంతో పాటు, గృహ నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల చొప్పున పెన్షన్ సౌకర్యం కల్పించాలని, విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పైలట్ ప్రాజెక్టుగా హుస్నాబాద్ నుంచే ప్రారంభించాలని వారు విన్నవించారు. అలాగే, ఉద్యమకారులకు ఉచిత బస్సు, రైలు ప్రయాణ సౌకర్యంతో పాటు మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక హెల్త్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారుల కోసం హైదరాబాద్‌లో ఉద్యమకారుల భవన నిర్మాణం నిమిత్తం 4 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. ఉద్యమ సమయంలో ఎఫ్ఐఆర్ నమోదైన వారు, జైలుకు వెళ్లిన వారు, అలాగే బైండోవర్ అయిన వారిని కూడా అర్హులుగా గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అంకుషవలి, పట్టణ అధ్యక్షుడు ఐలేని సంజీవరెడ్డి, సైదాపూర్ మండల కన్వీనర్ వస్తాదుల సదానందం, సిరంశెట్టి శ్రీనివాస్, గడ్డం స్వామి, వాల్వోజు జగదీశ్వర చారి, గంగం శ్రావణ్ కుమార్, రోళ్ల భాగ్య, వేలూరు స్వాతి, గుంటిపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ స్ఫూర్తితో.. హుస్నాబాద్‌లో సైన్స్ ఫెయిర్

హుస్నాబాద్, జనత న్యూస్: భారత రత్న సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను ఆవిష్కరించిన రోజును పురస్కరించుకుని, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్ ఘనంగా జరిగింది. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, వ్యవసాయ రంగం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు వారి సృజనాత్మకతకు అద్దం పట్టాయి. ముఖ్యంగా, విద్యార్థులు సొంతంగా తయారు చేసిన బెలూన్ కార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా పటిమను, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# మొండి బకాయి దారులకు రెడ్ నోటీసులు జారీ చేస్తాం: కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, జనత న్యూస్: ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించని మొండి బకాయి దారులకు నోటీసులు జారీ చేసి, మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హెచ్చరించారు. శనివారం నగరంలోని రేకుర్తి, కాపువాడ, అలుగునూరు, రాంనగర్, కోతి రాంపూర్ ప్రాంతాల్లో కమిషనర్ స్వయంగా పర్యటించి ఆస్తి పన్నుల వసూళ్లను పరిశీలించారు. అధికారులతో కలిసి పలు వ్యాపార సంస్థలను సందర్శించి ట్రేడ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. మొండి బకాయిల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ జారీ మరియు రీన్యువల్‌పై రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025--2026 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగియనున్నందున నగర ప్రజలు తమ ఆస్తి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులను సకాలంలో చెల్లించాలని సూచించారు. వార్డు అధికారులు డివిజన్ వారీగా ఫీల్డ్ స్థాయిలో తిరిగి వసూళ్లు చేపట్టాలని ఆదేశించారు. పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న వారికి రెడ్ నోటీసులు జారీ చేసి, గడువు ముగిసిన తర్వాత కూడా చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగర అభివృద్ధికి పన్నుల వసూళ్లు కీలకమని, ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే నగరంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని, గడువు ముగిసిన వారు వెంటనే రీన్యువల్ చేసుకోవాలని సూచించారు. పన్నులు చెల్లించని వ్యాపారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఆర్‌జీఎస్ నిధులపై బీఆర్ఎస్ ఆగ్రహం



చిగురుమామిడి,జనత న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలకు ఎన్ఆర్‌జీఎస్ నిధులు మంజూరు చేయకుండా వివక్ష చూపుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య విమర్శించారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా అన్ని గ్రామాల ప్రజల మద్దతుతో గెలిచారని గుర్తుచేశారు. అయితే ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే ఎన్ఆర్‌జీఎస్ నిధులు మంజూరు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.పీచుపల్లి, చిన్న ముల్కనూరు, రామంచ, గునుకులపల్లి, గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం తదితర గ్రామాలకు ఇప్పటివరకు ప్రొసీడింగ్‌లు కూడా జారీ చేయలేదని ఆక్షేపించారు. గతంలో వొడితల సతీష్ కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండలంలోని 17 గ్రామాలకు ఎలాంటి వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత చూపిస్తోందని, వెంటనే అన్ని గ్రామాలకు ఎన్ఆర్‌జీఎస్ ప్రొసీడింగ్‌లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సన్నీల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల రమేష్, సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు మహంకాళి కొమురయ్య, కాశబోయిన రాజు, మాజీ ఉపసర్పంచ్ పెండ్యాల సదానందం, దొనపాటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కృషి చేసిన రాజేందర్‌రావును అభినందించిన సీఎం



హైదరాబాద్, జనత న్యూస్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషికి కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిని రాజేందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం, ప్రచార వ్యూహం, చేపట్టిన ప్రణాళికలు, ఎన్నికల ఫలితాలు, తదనంతర పరిణామాలు మరియు పార్టీ గ్రాఫ్ పెరుగుదలపై ఆయన ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపింది. గతంలో సున్నా స్థాయి నుంచి 14 సీట్ల వరకు పార్టీ ఎదిగిన విషయాన్ని కూడా రాజేందర్‌రావు ప్రస్తావించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్‌రావు ఎంతో కృషి చేశారని, పార్టీ గ్రాఫ్ పెంచడంలో కీలక పాత్ర పోషించారని అభినందించినట్లు పేర్కొన్నారు. ఓటమి చెందామని నిరుత్సాహపడకుండా ప్రజల్లోనే కొనసాగాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టపరచాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన అభ్యర్థులు అధైర్యపడవద్దని ముఖ్యమంత్రి సూచించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో కరీంనగర్‌కు వచ్చి బహిరంగ సభలో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు రాజేందర్‌రావు వెల్లడించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు పార్టీ బలోపేతానికి కృషి కొనసాగిస్తానని రాజేందర్‌రావు పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఇంటర్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ కె. హైమావతి



సిద్ధిపేట, ఫిబ్రవరి 28 : మిరుదొడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటర్మీడియట్–2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, పూర్తిస్థాయి తనిఖీ అనంతరం మాత్రమే విద్యార్థులను లోపలికి అనుమతించాలని స్పష్టం చేశారు. కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. విజిటర్ రిజిస్టర్‌లో సంతకం చేసిన కలెక్టర్, మిగతా పరీక్షలు కూడా సజావుగా నిర్వహించాలని సూచించారు.

## భూ రికార్డులపై రైతులకు భరోసా కల్పించాలి: కలెక్టర్ కె. హైమావతి

**110 మంది లైసెన్స్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాల పంపిణీ**



సిద్ధిపేట, ఫిబ్రవరి 28 : భూ రికార్డుల విషయంలో రైతులు, యాజమాన్యులకు నమ్మకం కలిగించేలా లైసెన్స్ సర్వేయర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 110 మంది సర్వేయర్లకు కలెక్టర్ ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. భూములపై వివాదాలు తగ్గించి, రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రెండో విడత శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు పరీక్షల ద్వారా ఉత్తీర్ణత సాధించి అర్హత పొందిన 110 మందికి లైసెన్సులు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలాల వారీగా భూముల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సర్వేయర్లను కేటాయిస్తామని చెప్పారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే సర్వేయర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, ఇందుకు అవసరమైన సామగ్రిని ప్రభుత్వం అందజేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖకు చెందిన సుదర్శన్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో

# యువత కీలకం

## మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్, జనత న్యూస్: ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని, దేశ ప్రగతిలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ 2047" కార్యక్రమం నేపథ్యంలో శనివారం కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర, జాతీయ స్థాయి ఎంపికల కోసం "వికసిత్ భారత్" అంశంపై ప్రసంగ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక అభివృద్ధి, సుస్థిర వృద్ధి, యువత పాత్ర వంటి అంశాలపై ప్రసంగించారు. స్వాతంత్ర్యానికి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే ప్రధాని మోదీ "వికసిత్ భారత్ 2047" కార్యక్రమాన్ని ప్రారంభించారని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, వ్యవసాయంలో సాంకేతిక వినియోగం ద్వారా రైతుల ఆదాయ వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ నెట్‌వర్క్ విస్తరణ, పర్యావరణ పరిరక్షణ, పారదర్శక పాలన వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని, దేశ ప్రగతిలో తమ పాత్రను చురుకుగా నిర్వర్తించాలని మేయర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రసంగించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం ముగింపులో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మేయర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై అనవసర వ్యాఖ్యలు మానుకోవాలి

**సోమిడి వేణు ప్రసాద్ హెచ్చరిక**



కరీంనగర్, జనత న్యూస్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌పై విమర్శలు చేసే నైతిక అర్హత బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్లా హరి శంకర్‌కు లేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ విమర్శించారు. శనివారం కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బండి సంజయ్‌పై అవాకులు చెవాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కరీంనగర్ ప్రజలు రెండు సార్లు ఎంపీగా ఆశీర్వదించారని, ఆయన అభివృద్ధి పనితీరును ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయంలో బండి సంజయ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ఆయన కృషి చేసారని, 19 మంది మహిళా కార్పొరేటర్లు గెలుపొందడంలో సంజయ్ పాత్ర ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై పుస్తకమే విడుదల చేశామని, విమర్శలు చేసే వారు ముందుగా ఆ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో నగరాభివృద్ధి జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీపై నమ్మకంతోనే విజయం అందించారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నేతలు తమ పార్టీ అంతర్గత సమస్యలకు సమాధానం చెప్పకుండా బీజేపీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని, ఇకపై ఆయనపై అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించబోమని సోమిడి వేణు ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నం ప్రకాష్, తాటి ప్రభావతి, గాజె శివరామ్, మేకల వెంకటేశ్, భూపతి రవీందర్, బండ రమణ రెడ్డి, దేవసాని సరస్వతి, కర్రి అనిల్, కోలిపాక శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడిచినా తిరుమలనగర్ రోడ్డుకు పరిష్కారం లేదే?

**పనులు తక్షణమే ప్రారంభించాలి: పైడిపల్లి రాజు**



కరీంనగర్, ఫిబ్రవరి 28: కరీంనగర్ నగరంలోని 40వ డివిజన్ పరిధిలో తిరుమలనగర్ నుంచి కట్టరాంపూర్, హనుమాన్‌నగర్ వెళ్లే రహదారి ఏండ్లుగా తవ్వి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు విమర్శించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రివేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టి, అంతర్గత రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. నగరంలోని అనేక కాలనీల్లో ఇదే పరిస్థితి ఉందని, తిరుమలనగర్ రోడ్డుదుస్థితి మచ్చుకేనని అన్నారు. నూతనంగా ఎన్నికైన మేయర్ తొలి మున్సిపల్ సమావేశంలోనే పెండింగ్‌లో ఉన్న రహదారి పనులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలుగా నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. స్మార్ట్ సిటీ పేరుతో వందల కోట్ల నిధులు ఖర్చు చేశామని చెప్పినా, ప్రజలకు మాత్రం కనీస సౌకర్యాలు అందడం లేదని విమర్శించారు. గతంలో చేపట్టిన పనులపై సమగ్ర విచారణ జరిపించి, అవకతవకలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమలనగర్ రోడ్డుపై వెంటనే చర్యలు తీసుకోకపోతే నగర ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# నగరపాలక సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం: మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, ఫిబ్రవరి 28: నగరపాలక సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులది కీలక పాత్ర అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికురాలు మాచర్ల లక్ష్మి, సహాయ ఇంజనీరు అయూబ్ ఖాన్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉపమేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై కమిషనర్, పాలకవర్గ సభ్యులతో కలిసి మాచర్ల లక్ష్మి, అయూబ్ ఖాన్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం లభించే ప్రభుత్వ ప్రయోజన పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రజలకు అత్యంత సమీపంగా సేవలందించే వారు అని పేర్కొన్నారు.

నగరపాలక సంస్థకు మంచి పేరు రావాలంటే ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మాచర్ల లక్ష్మి, అయూబ్ ఖాన్‌ల సేవలు చిరస్మరణీయమని, వారు ఆరోగ్యంగా సుఖసం తోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉపమేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగర ప్రజల ఆరోగ్యం, సౌకర్యాల కోసం పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. నగరాన్ని తమ ఇంటిలా భావించి శుభ్రతను కాపాడే వారు కార్మికులేనని ప్రశంసిం చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అయూబ్ ఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నగర శ్రేయస్సు కోసం కృషి చేసే ఉద్యోగుల సేవలు అమూల్యమని అన్నారు.

పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల నగర అభివృద్ధికి అవస రమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన మాచర్ల లక్ష్మి, అయూబ్ ఖాన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ సువార్త, ఉప కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, సహాయ కమిషనర్ దిలీప్ కుమార్, పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఓటమికి నేతల అహంకారమే కారణం: జాగృతి



కరీంనగర్, ఫిబ్రవరి 28: బిఆర్ఎస్ పార్టీ ఓటమికి కేటిఆర్, హరిష్ రావు ల అహంకార ధోరణులే ప్రధాన కారణమని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆరోపించారు. కార్యకర్తలను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడంతో పార్టీ ఓటమి చెందిందని ఆయన పేర్కొన్నారు. న్యాయస్థానం జాగృతి అధ్యక్షురాలు కవితకు అనుకూల తీర్పు ఇచ్చిన సందర్భంగా తెలంగాణ సమాజం ఆనందం వ్యక్తం చేస్తున్న వేళ, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పార్టీ ఓటమికి ఢిల్లీ మద్యం కేసే కారణమని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పార్టీ అసలు ఎందుకు ఓడిపోయిందో తెలుసుకోవడానికి హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహించినప్పుడు పలువురు నాయకులు, కార్యకర్తలు నేతల వైఖరిపైనే అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో కార్యకర్తలకు దూరంగా ఉండటం, ఉద్యమకారులను పక్కన పెట్టడం, పైరవీకారులు, కబ్జాకోరులను ప్రోత్సహించడం వంటి చర్యల వల్లే పార్టీ ప్రజాదరణ కోల్పోయిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టడం కూడా ఓటమికి కారణమైందన్నారు. ముఖ్యంగా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి ఆరోపణలు పార్టీకి నష్టం చేకూర్చాయని పేర్కొన్నారు. కవితపై నమోదైన కేసే ఓటమికి కారణమని చెప్పడం వాస్తవాలను పక్కనబెట్టడమేనని అన్నారు. పార్టీ బలాన్ని గొప్పగా చెప్పుకునే నేతలు ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఎందుకు వచ్చిందో నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. కష్టకాలంలో నాయకత్వానికి అండగా నిలవాల్సిన నేతలు విభేదాలకు కారణమయ్యారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కవితకు మద్దతుగా నిలుస్తున్నారని, ఆమె నాయకత్వాన్ని బలపరుస్తున్నారని గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



కరీంనగర్, ఫిబ్రవరి 28: అల్ఫోర్స్ విద్యాసంస్థలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ఖ్యాతి గాంచిన భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకట రామన్ గారికి ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. కొత్తపల్లి, భగత్‌నగర్, మంకమ్మతోట, వావిలాలపల్లి ప్రాంతాలలో ఉన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రాంగణాల్లో వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సర్ చంద్రశేఖర వెంకట రామన్ భారత విజ్ఞాన రంగానికి అపార సేవలు చేశారని పేర్కొన్నారు. రామన్ ప్రభావాన్ని కనుగొని ప్రపంచ ఖ్యాతి గడించిన ఆయనకు నోబెల్ బహుమతి ప్రదానం చేయబడిందని, భారతరత్న పురస్కారం కూడా అందుకున్నారని తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సర్ చంద్రశేఖర వెంకట రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని, కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస పెంపొందించుకోవాలని సూచించారు. కఠోర శ్రమ, అచంచల సంకల్పం ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. యువత శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు సౌరశక్తి వినియోగం, ఆహార శృంఖల, కృత్రిమ మేధస్సు, యంత్ర మనుషుల వినియోగం, సేంద్రియ వ్యవసాయం, పరిశుభ్రత ప్రాముఖ్యత, గణిత విన్యాసాలు తదితర అంశాలపై నమూనాలు ప్రదర్శించారు. సర్ చంద్రశేఖర వెంకట రామన్ జీవితం ఆధారంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొందించడంలో కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి: జస్టిస్ పుల్లా కార్తీక్

సిద్ధిపేట, ఫిబ్రవరి 28 : పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలని హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ సూచించారు. శనివారం ఆయన సిద్ధిపేట జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి కె. సాయి రమాదేవి మరియు ఇతర న్యాయమూర్తులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ పుల్లా కార్తీక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. కోర్టు హాల్లో నిర్వహించిన జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన, జిల్లాలో వివిధ కేసుల డిస్పోజల్ స్థితి, పెండింగ్ కేసులపై న్యాయమూర్తులు మరియు సిబ్బందితో సమీక్షించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం న్యాయశాఖ బాధ్యత అని పేర్కొంటూ, కేసులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసులు తగ్గించే దిశగా నిరంతర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కె. సాయి రమాదేవి, అదనపు జిల్లా జడ్జి వై. జయప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్, ఇతర జిల్లా న్యాయమూర్తులు,



ఏవో సుల్తాన్ ఆసిఫ్ ఇక్బాల్, వై. రవీందర్, పోలీసు అధికారులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ జనార్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తాటికొండ రమేష్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహణ


**సి.వి. రామన్ స్ఫూర్తితో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి: అదనపు కలెక్టర్ డా. అశ్విని వాకడే**



కరీంనగర్, ఫిబ్రవరి 28: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ విజ్ఞాన భవనంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. అశ్విని తనాజీ వాకడే ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను గ్రహించాలన్నారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడం ద్వారా సమాజ సమస్యలకు సరైన పరిష్కారాలు కనుగొనవచ్చని తెలిపారు. సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ప్రభావం" గురించి వివరిస్తూ, ఆ పరిశోధనకు గాను ఆయనకు నోబెల్ బహుమతి లభించిన విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకుని పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య, ప్రణాళిక సమన్వయకర్త శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థుల్లో శాస్త్రీయ మనోభావం పెంపొందించి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్**



సంగారెడ్డి: నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ తెలిపారు. శనివారం సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షేక్ షఫీ అహ్మద్, కౌన్సిలర్లు వీణ హరీష్, నవాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వనిత మాట్లాడుతూ సంగారెడ్డి నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయి బ్రాహ్మణుల కమిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లి నూతన భవనం మంజూరు అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు నూతన పాలకవర్గంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనలో పట్టుదలతో ఉండాలి



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలోని సి.వి. రామన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం జరిగిన స్పోర్ట్స్ డే వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌ల ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం పదో వార్డు కౌన్సిలర్ సావుల మంజుల మాట్లాడుతూ, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు స్ఫూర్తిని నింపేందుకు ఆమె స్వయంగా ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను బహుకరించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వరూప, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com